# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 02 జూన్, 2025 | పేజీలు : 06


## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



వివరాలు మెయిన్‌లో...

# 3నెలల రేషన్ బియ్యాం ఒకే సారి పంపిణీ

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్,జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్‌బియ్యం జూన్ మాసంలో ఒకేసారి లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు చౌకదరల దుకాణాలకు 3నెలల బియ్యాన్ని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులోని మండల లెవెల్ స్టాక్ సెంటర్‌ను సందర్శించి అక్కడి నుండి మండలాల్లో రేషన్‌దుకాణాల లారీలకు సరఫరా అవుతున్న తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎస్ పాయింట్ నుండి రేషన్‌షాపులకు తరరించే బియ్యం, పరిణామం, ఎన్ని రోజుల సమయం పడుతుందని అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం సరఫరా చేసేందుకు సరిపడా వాహనాలను సమకూర్చి హమాలీల కొరత లేకుండ చూసుకొని లబ్దిదారులకు ఇబ్బంది కలుగకుండ అన్ని రేషన్ షాపుల్లో బియ్యం ఉండేలా చూసుకోవాలని జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ప్రవీణ్‌కు ఆదేశించారు. ఆనంతరం కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పేదప్రజలకు ఇబ్బంది కలుగకుండ ఉద్దేశ్యంతో జూన్,జూలై, ఆగస్టు మూడు మాసాలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని జూన్‌లోనే లబ్దిదారులకు జిల్లా వ్యాప్తంగా గల 686



చౌకదర దుకాణాల ద్వార పంపిణీ చేసేందుకు జరుగుతుందన్నారు. అందుకు ప్రతి నెల 5700 మెట్రిక్ టన్నుల బియ్యం చొప్పున 3నెలలకు 17482 మెట్రిక్ టన్నుల బియ్యం అందించటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈనెల 26 నుండి మండల లెవేల్ స్టాక్ పాయింట్స్ నుండి అన్ని రేషన్‌షాపులకు మూడు నెలల బియ్యం సరఫరా జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని సంబంధిత ఆర్డీఓలు, తహశీల్దార్లు ఈకార్యక్రమాన్ని పర్యావేక్షిస్తారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ,ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులను అభినందించిన సిపి అనురాధ







**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా, సేవా పథకాల్లో పలువురికి చోటు లబించింది. ఉత్తమ సేవా పథకంలో మహమ్మద్ మిస్బోద్దీన్ హెడ్‌కానిస్టేబుల్ సిసిఆర్‌బి లభించింది. సేవా పథకాల్లో చేర్యాల సిఐ ఎల్ శ్రీనివాస్, ఎబి దుర్గా మహిళ పోలీస్‌స్టేషన్, వి.రఘు ఎఎస్ఐ ట్రాపిక్ పోలీస్‌స్టేషన్‌కు లభించింది. 2025 తెలంగాణ రాష్ట్ర అవతవరణ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవా. సేవా పథకాలు లభించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారు. ఈసందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ ప్రజలకు గుర్తుండేల పోలీసు అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. డిపార్టుమెంట్‌లో అంకిత భావంతో నీతి,నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి ఏదో ఒక రోజు తప్పకుండ వస్తుందన్నారు. ఉత్తమ సేవా పథకాలు అందుకున్న అధికారులు మరింత రెట్టింపు ఉత్సాహాంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలన్నారు.

# ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

### పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే హెచ్‌ఆర్‌జేఆర్ లక్ష్యం
### హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చిదిద్దుతామని ప్రజలకు హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి (హెచ్‌ఆర్‌జేఆర్) ట్రస్టు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి భరోసానిచ్చారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు పని చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తొర్రూరులో ట్రస్టు ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని చెప్పారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్టు కృషి చేస్తుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో



పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో ఉచిత మెగా వైద్య శిబిరం దోహదపడిందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందని చెప్పారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ, సహకారాలు అందించిన అజరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంతో పాటు వైద్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సత్యకిరణ్, డాక్టర్ సమర్ధరెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ అఖిలతో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గౌడ విద్యార్థులు ఉన్నత మైన లక్ష్యాలను ఎంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులకు పిలు పునిచ్చారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనంలో 10వ తరగతి, ఇంటర్మీ డియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వ ర్యంలో ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్య క్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ లక్ష్మీ నారాయణ గౌడ్ లు సభ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో గౌడ విద్యార్థులు ఎంతో మంది కష్టపడి చదువుల్లో రాణిస్తు న్నారని, వారిని మరింత ఉత్తేజ పరుస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా, సమాజ సేవకులుగా రాబోయే బావి భారతానికి నిర్దేశకులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంక ల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) ఆధ్వర్యంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమా లను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా మాజీ అధ్యక్షులు డాక్టర్ బి. విజయ్ భాస్కర్, గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి శ్రీనివాస్ గౌడ్, గౌడ ప్రతిభ పురస్కార్ కార్యక్రమ కన్వీనర్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్,పోశాల కుమార స్వామి, కంకటి సాగర్, మార్క రవి గౌడ్ పాల్గొన్నారు.

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలి



ప్రజాపక్షం/నర్సంపేట : దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలని, అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహ రించుకోవాలని, మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపాలని సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటి నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్ మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ ల అధ్యక్షతన (ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధం , అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్) సంఘాల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలపై మావోయిస్టులపై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిజే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం సీజ్ ఫైరింగ్ ప్రకటించి మావోయి స్టులతో శాంతి చర్చలు జరపాలని, 1/70, అటవీ హక్కుల చట్టం 2006 ను అమలు చేయాలని, ఆదివాసీల భూమి హక్కును ప్రశ్నించే హక్కును, జీవించే హక్కును పోరాడే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుక్ష గుత్తగా దొంగిలిస్తున్నారని, స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారని, నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను, ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నా యన్నారు. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ, షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, ముఖ్యంగా ఆదివాసీ లను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నా యని, అక్కడ జీవిస్తున్న ఆదివాసీ, గిరిజన గ్రామాలను తగులబె డుతున్నాయని, వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బం ధిస్తున్నాయని, ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననా నికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నా యన్నారు. ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించా లని కోరారు. నాడు బ్రిటిష్ వారు సైన్యాన్ని దింపి ఆదివాసులను, గిరిజనులను తుద ముట్టించినట్లుగా నేడు మోడీ, షాలు స్వాతంత్ర దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాదిమంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపిందని, అక్కడ క్యాంపులు పెట్టి ఆదివాసుల మనుగడను వారి జీవితాన్ని అల్లక ల్లోలం చేస్తున్నదని, అడుగడుగున సోదాలు, హత్యలు, దాడులు, వేధింపులు అక్రమ అరెస్టులు ఎన్కౌంటర్ల పేరిట ఆదివాసులను చంపుతున్నదన్నారు. గత సంవత్సర కాలంగా వందలాది మంది ఆదివాసీలను సైనిక బలగాల చేత హత్యగావిస్తుంది. ఆదివాసి జాతి హననానికి పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని, లేనియెడల దేశంలోని ప్రజాస్వా మిక మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసనను ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అలాగే కర్రెగుట్టలపై, మధ్య భారతంలో మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, ప్రజా కవి గొట్టిముక్కుల యోచన, టి టి ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్లురు సదానందం, టీపీటిఎఫ్ రాష్ట్ర నాయకులు జనగాం కుమార స్వామి, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు మద్దెల సరళ , తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఈర్ల పైడి , మాదు రైతు కూలీ సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అరుణో దయ కళాకారులు సునీల్, రాజేందర్, పాపన్న ,రామచందర్ ,విక్రమ్, ఎల్లన్న, దేవేందర్ , మోడెం శ్రీలత, ఈర్ల పద్మ, అనిల్ కుమార్ ,చంద్రగిరి, శంకర్, వెల్డింగ్ రాజు, నర్సింగరావు, మధు, సాంబరాజు, జీవన్ ,శివరాత్రి కుమారస్వామి ,సుఖ వీరన్న, తది తరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలతో రాష్ట్రానికి వచ్చిన ప్రయోజనం ఏమి?



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఈ నెల 10 నుండి 31 వరకు నిర్వహించిన ప్రపంచ సుందరీ మణుల అందాల పోటీలతో రాష్ట్రా నికి ప్రయోజనం శూన్యం అని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్య వర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రా ములు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రపంచ సుందరి 2025 పోటీలలో 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొని తమ అందాలను ప్రదర్శించారని, అట్టహాసంగా ముగింపు ఉత్సవాన్ని శని వారం సాయంత్రం నిర్వహించారని, ఈ పోటీల నిర్వహణ వలన రాష్ట్రంలోని ప్రజ లకు ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రం ఒక వైపు అంతులేని అప్పుల పాలై ఆర్థిక ఇబ్బం దులలో ఉంటే అభివృద్ధి కార్యక్రమాలకు సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత ఉన్న తరుణంలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి అందాల భామల పోటీలు నిర్వ హించడం ఎవరి కోసమని ప్రశ్నించారు. ఈ పోటీల వలన రాష్ట్రం లోని మహిళలకు గాని, సామాన్య ప్రజలకు గాని ఎవరికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అనవస రమైన దుబారా ఖర్చులతో రాష్ట్రం మరింత ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల భారం పెరుగుతుందే తప్ప మరొకటి లేదన్నారు. ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం అనవసరమైన దుబారా ఖర్చులు మానుకోవాలని సూచిం చారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యంగా వ్యవ సాయ కార్మికులకు సంవత్సరానికి 12వేల ఆర్థిక సహాయం, మహిళలకు నెలకు 25 వందలు., నిరుద్యోగ యువకులకు నిరు ద్యోగ భృతి మొదలైన వాగ్దానాలు అమలు జరిపేందుకు నిధులు సమీకరించుకోవా లని సూచించారు. వాగ్దానాలను అమలు జరపడంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ డంలో విఫలమైతే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



ప్రజాపక్షం/ఖానాపూర్: స్థానిక సంస్థల ఎన్ని కలు ఎప్పుడు నిర్వహించిన కూడా సిద్ధంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఖానాపురం మండలాధ్య క్షుడు రాధారపు అశోక్ అధ్యక్షతన ఏర్పాటుచే సిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కూడా సిద్ధంగా ఉండా లని, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, ప్రతి వార్డులలో అభ్యర్థులను ఎంపిక చేసి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాధారపు అశోక్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, మండల ఉపాధ్య క్షుడు మండవ నరేష్, గోలి అరవింద్ రెడ్డి, కోడియాల యాకస్వామి, కోశాధికారి మండవ కనుకదుర్గ, కార్యద ర్శులు అటికె సునీత కుమారస్వామి, గొంది కిరణ్, బానోత్ అనిల్, షేక్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్ర త్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేప ట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రా వుకి ఎంతో మంది ఆత్మ బలిదా నాల త్యాగాలు ఫలితంగా, ఎన్నో కేసులు, ఎన్నో అవమానాలు, జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ములుగు నియోజకవ ర్గంలోని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించాలని అన్ని మండ లాధ్యక్షులకు, బిఆర్ఎస్ శ్రేణులకు, కార్యకర్త లకు, యువకులు బడే నాగజ్యోతి పిలుపుని చ్చారు. అదేవిధంగా ములుగు జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బడే నాగజ్యోతి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. కావున కార్యక ర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం విజ యవంతం చేయాల్సిందిగా కోరారు.

# మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన రైస్ మిల్లర్ అసోసియేషన్



ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: 2023 సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్ష నేత, ఉద్యమ కారుడిపై గౌరవంతో మల్లంపల్లి మండలానికి జెడి మల్లంపల్లి మండ లంగా నామకరణం చేపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లిని జెడి మల్లంపల్లిగా ప్రకటించిన సంద ర్భంగా మంత్రి సీతక్కకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలుపుతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్య క్షుడు బాదం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పి చైర్మన్, కీర్తిశేషులు కుసుమ జగదీష్ పేరు మీద శని వారం రోజున జెడి మల్లంపల్లి మండలంగా జీవో జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆయన జగదీష్ అభిమానిగా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన జగ దీశ్ ఉద్యమకాలంలో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేసా డని అన్నారు. జగదీశ్ మరణం అనంతరం టిఆర్ఎస్ జెడి మల్లం పల్లి మండలంగా ప్రకటిస్తామని ఆయన దశదినకర్మ రోజున ప్రసం గాలకే పరిమితమై ప్రగల్బాలు పలి కారని అన్నారు. తర్వాత వచ్చిన సార్వత్రిక ఎన్నికలలో తూతూ మంత్రంగా మల్లంపల్లిని మండ లంగా ప్రకటన చేశారని పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారంలో మల్లం పల్లికి వచ్చిన సందర్భంలో సీతక్క మాట్లాడుతూ మల్లం పల్లి మండలాన్ని జెడి మల్లంపల్లి మండలంగా మండల ఏర్పాటు చేసి ఉద్యమకారుడికి గుర్తింపు దక్కేలా చేస్తా మని అన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రి సీతక్క ఆ మాటను నిలుపుకున్నారని అన్నారు. జగదీష్ దశదినకర్మ రోజున బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన విధంగా మల్లంపల్లి మండల కేంద్రంలో జగ దీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

## కొండా లక్ష్మణ్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మూడు తరాల స్వాతంత్ర్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి,తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నిఖార్సైన తెలంగాణ పోరాట యోధుడు,మాజీ మంత్రివర్యులు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ ని తెలంగాణా జాతిపితగా ప్రకటించాలని మాజీ శాసనసభ్యులు, వరంగల్ ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు వన్నాల శ్రీరాములు డిమాండ్ చేశారు. కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఫెడరేషన్, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హంటర్ రోడ్ లోని బీసీ నేత విద్యార్థుల హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లక్ష్మ ణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా బీసీ నేత హాస్టల్లోని బాపూజీ విగ్రహం వద్ద ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ వాల్ పోస్టర్ను వన్నాల శ్రీరాములు ఆవిష్కరించారు. కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ మెందు రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వన్నాల శ్రీరాముల తో పాటు,ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారు సమ్మారావు,వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ్ సాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు వన్నాల భాస్కర్, రవీందర్ పాల్గొన్నారు.అంతకు ముందు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ అమర్ హై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. .

## రైతు భూసమస్యలకు రెవెన్యూ సదస్సులో పరిష్కారం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యలను పరిష్కరించేందుకు రేపటి నుంచి రైతు సదస్సులు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు భీమదేవరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, 4న కొప్పూర్ మండల పరిషత్ స్కూల్, 5న గట్లనర్సింగాపూర్ రైతు వేదిక, 6న కొత్తకొండ గ్రామపంచాయితీ, 9న ముత్తారం మండల పరిషత్ స్కూల్, 10న మల్లారం జిల్లా పరిషత్ హైస్కూల్, 11న మాణిక్యాపూర్ జడ్ పిహెచ్ఎస్, 12న ముల్కనూర్ రైతు వేదిక, 13న ముస్తాఫాపూర్ గ్రామపంచాయితీ, 14న కొత్తపెల్లి గ్రామపంచాయితీ, 15న రత్నగిరి గ్రామ పంచాయితీ, 16న వంగర గ్రామ పంచాయితీ వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. సదస్సుల్లో అన్ని రకాల భూసమస్యలు పట్టాదారు పేరు, భూమి స్వభావం సవరణ, సాదబైనామ కొనుగోలు, వారసత్వ పట్టా మార్పిడి తదితర రైతు సమస్యలకు దరఖాస్తులు స్వీకరిస్తారు.

# తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆరే



**ప్రజాపక్షం/హనుమకొండ :** కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించి కొట్లాడి కేసీఆర్ తెలంగాణ సాధించారని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే నేటి స్వరాష్ట్రం అని, కేసీఆర్‌ది, తెలంగాణ ప్రజలది పేగుబంధం అని అన్నారు. సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్ అని, 14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడని, సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చిందని,కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, నబచ్చు అనిల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు. గ్రామగ్రామాన జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఎగరేవేయాలని, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు.

# ఫిట్‌నెస్‌కు ప్రోత్సాహం పేరుతో సైకిల్ ర్యాలీ

**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ నగరంలో ఆదివారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఏజే పైడల్స్ అండ్ ట్రై సిటీ రైడర్స్ వారి" అనుసంధానంతో ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మై భారత్, ఏజే పెడల్స్, ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. హంటర్ రోడ్ నుండి మై భారత్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ సమక్షంలో ప్రారంభమైన ఈ ర్యాలీ నగర పరిధిలో సాగింది. ఈ ర్యాలీ ప్రధానంగా ప్రజల్లో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడం, సైక్లింగ్ ద్వారా శారీరక దృఢత్వాన్ని సాధించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడంలో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒకరోజు సైక్లింగ్ చేయాలని తాను కోరుకుంటున్నానని అన్నారు.మై భారత్ సంస్థ యువతలో దేశభక్తి, ఆరోగ్యపరమైన జీవనశైలి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఏజే పెడల్స్ , ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సైక్లింగ్ ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడిన నేపథ్యంలో, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులు భావిస్తున్నారని చెప్పారు. సైక్లింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఏజే పెడల్స్ నుండి జయంత్, అవినాష్, నిఖిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్యపరమైన జీవనశైలిపై ప్రచారం చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు



**ప్రజాపక్షం/తొర్రూరు :** భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 3 నుండి 20 వరకు భూ భారతి సదస్సులు గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ ఇప్పుడు భూ భారతిగా మారి సాదా బైనామాలు, భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామాల వారిగా ప్రతి గ్రామంలో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఏర్పాటు చేసిన గ్రామంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన భూ భారతి 2025 యాక్ట్ ప్రకారం సైదా బైనామాల భూ సమస్యల పరిష్కారానికి పరిష్కారం లభించనుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకొని పరిష్కారం కోసం ఈ సదస్సులను వినియోగించుకోవాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి:** నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి మండలం లోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలలో 2000 2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, రాళ్ల బండి రాజేశం, బానోత్ రాజేందర్, ఆలూరి భాస్కర్, రాము, బాపూలకు పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తిక్క ప్రవీణ్, సింగనవేణి చిరంజీవి, మిరియాల మహేందర్, వెన్నంపల్లి నాగరాజు, రాళ్ళబండి నిశాంత్, ఏకుల శీను, దుర్గాప్రసాద్, లలిత, కల్పన, లావణ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం ఎన్నికలు ప్రశాంతం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో హంటర్ రోడ్డు లోని వెలమ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహిం ప్రధాన ఎన్నికల అధికారి దశరథరావు తెలిపారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలమ సంఘం ఎన్నికలు నిర్వహించకుండానే ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకునే వారని కానీ ఈసారి పోటీ ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రత్యక్ష ఎన్నికలు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి పిన్నింటి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డొచ్చిన వేళ బిడ్డొచ్చిన వేళ రేవంత్‌కూ కలిసొచ్చిన వేళా

**ప్రజాపక్షం/నెక్కొండ:** సహజంగా తెలుగు నాట గొడ్డొచ్చిన వేళ బిడ్డ వచ్చిన వేళ,రైతు నూతనంగా పశువులను కొనుగోలు చేసి తన కొట్టంలో కట్టుకున్న వేల విశేషం, బిడ్డ వచ్చిన వేలా అంటే తన ఇంట్లో ఆడపిల్ల పుట్టిన, మెట్టినింటికి ఆడపిల్ల వచ్చిన వేలా విశేషం, అని అంటూ ఉంటారు. అలా ఆ కోవాలోకే ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు పలు వర్గాల నోట వినబడుతున్నది. అందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో తొలకరి వర్షాలు ఏనాడు రోహిణి కార్తిలో కురవలేదు ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల క్రితం రోహిణి కార్తి లో వర్షాలు పడి ఉండొచ్చని కొందరు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం రోహిణి కార్తిలో విపరీతమైన వర్షాలు పడడంతో రోహిణి కార్తీలో ఎలాంటి విత్తనాలు వేసిన ఆ రైతుకు పంట తెగులు రాకుండా, దిగుబడి మంచిగా వస్తుందనేది రైతుల నమ్మకం, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారాన్ని అధిరోహించిన తర్వాత ఇలా రావడంతో రాజ్యాధినేత ఎవరైతే పరిపాలిస్తారో వారి మీద కూడా ఈ ప్రభావం ఉంటుందని, ప్రజల నానుడి, అందుకే ప్రజలందరూ, గోడ్డొచ్చిన వేళ, బిడ్డొచ్చిన వేళ, రేవంత్ కూ కలిసి వచ్చిన వేళ అంటున్న ప్రజానీకం.

## పెద్దమ్మ గుడికి రూ.25వేల చందా ఇచ్చిన మాజీ చైర్మన్



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లిలో ముదిరాజ కుల దైవం పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం టిఆర్ఎస్ పార్టీ పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి 25 వేల రూపాయలు విరాళం ముదిరాజకుల పెద్ద లకు అందించారు ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కులాలు ఏమైనా మతాలు ఏమైనా అందరి ప్రయాణం ఒకటెనని ఎవరు ఏ రీతిగా కొలిచిన మానవాళి అంతా సౌఖ్యంగా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షతో ముదిరాజుల కుల దేవత పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూరిపల్లి ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారత్ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి..

తహసీల్దార్ చంద్రశేఖర్




**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండలంలో ఈ నెల 3 నుండి 20 వరకు భూ భారతి రెవేన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భూమి యజమానులు,రైతులు తమ భూమి రికార్డుల్లో ఏమైన సమస్యలుంటే,అర్హత ఉండి రెవేన్యూ రికార్డులో పేర్లు నమోదు కాకపోయినా మరే ఇతర భూ సమస్యలున్నా రెవేన్యూ సదస్సులో రైతులు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పాముకాటుకు పాడి గేదె మృతి



**ప్రజాపక్షం/కొహెడ :** పాముకాటుకు పాడి గేదె మృతి చెందిన ఘటన కొహెడ మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.రైతు పోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు మంద మల్లయ్య తండ్రి పెద్దబాలయ్య రోజులాగే తన వ్యవసాయ పొలం వద్ద పాడి గేదె ఉంచాడు.తెల్లవారుజామున వెళ్ళేసరికి కిందపడి ఉండడంతో సంబంధిత పశువుల వైద్యాధికారికి సమాచారం అందించగా ఆదివారం తెల్లావారుజామున గేదె మృతి చెందినట్లు తెలుసుకున్నారు.ఆకస్మితంగా పాడి గేదె మృతి చెందడంతో సుమారు 90 వేల రూపాయలు నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబ సభ్యులు కోరారు.

## లారీని ఢీ కొట్టిన కారు ఇద్దరికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/కొండపాక :** ముందు వెళ్తున్న లారీని కారు వెనుక వైపు ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగింది.వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు తిమ్మారెడ్డిపల్లి శివారులో ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టి డివైడర్‌కు తాకి అటువైపు రోడ్డు పైకి దూసుకెళ్లింది.దాంతో కారులో ప్రయాణం చేస్తున్న కరీంనగర్‌కు చెందిన రవి, రాజకుమార్ అనే ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా అందె అశోక్



**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల మండల 13వ మహసభలు స్థానిక ఫంక్షన్ హాలులో జరుగగా ఈ మహసభల్లో సిపిఐ మండల కార్యదర్శిగా రెండవ సారి అందె అశోక్‌ను ఎన్నుకున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహయ కార్యదర్శులుగా కత్తుల బాస్కర్ రెడ్డి, రామగళ్ల నరేష్, కోశాధికారిగా నంగి కనుకయ్య, కార్యవర్గ సభ్యులుగా పొన్నబోయిన మమత, ఈరి భూమయ్య, పోషబోయిన పరమశేఖర్, గూడెపు సుదర్శన్, ఆవుశేర్ల కృష్ణ, బండారి సిద్దయ్య, సత్తాల మహేష్, కర్రే ఆంజనేయులు, అరిగె కావ్య, బంగారు ప్రేమ్ కుమార్, పొన్నబోయిన శ్రీనివాస్, నంగి సత్తయ్య, కడుదూరి పుల్లరెడ్డి, దండబోయిన కనుకయ్య, చిగుర్ల నాగరాజు, బూర సీతరాములు, ఎగుర్ల ఎల్లయ్య, మనేపల్లి కిష్టయ్య, శెట్టి శ్రీకాంత్, ఇమ్మడి శ్రీనివాస్, బండారి నర్సయ్య, గుజ్జుల సురేందర్, చుంచు అశోక్, ఎండీ యాసిన్, సిద్దిరాం భద్రయ్య, మీనుగు బాలరాజు, 28 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన సిపిఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు పవన్, మాజీ ఎంఎల్‌ఏ సిహెచ్ రాజారెడ్డి, చేర్యాల ప్రాంత నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** దళిత విద్యార్థులు పాష్ సొసైటి నుండి రాలేదని వాళ్ళ బాత్ రూమ్ లు, రూమ్ లను పిల్లలే క్లినింగ్ చెసుకొవాలని, అవమానపరిచి తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం అయన నిజాంపేటలో మాట్లాడుతూ, ఇటివల ప్రిన్సిపాల్ ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో అవమానపర్చడమే కాకుండా బానిసల కంటే హీనంగా అవమానపర్చడం తగదన్నారు. తన క్లినింగ్ ఆదేశాలను ప్రశ్నించే తల్లిదండ్రులు, పిల్లలు పై చర్యలు తీసుకొవాలని హూకుం జారి చేయడం సిగ్గు చేటన్నారు. ముందుగా తన కార్యాలయంలో తన బాత్ రూమ్ లను క్లిన్ చెసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. తన వాఖ్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికె గురుకుల బోధనలో, అహరం లో నాణ్యత కరువైనదన్నారు. దళిత విద్యార్థులను అవమాన పరిచిన కార్యదర్శి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళశాలలను మూసి వేయడాన్ని ఉపసంహరించుకొవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, డిబిఎఫ్ మండల అధ్యక్షులు బ్యాగరీ చంద్రం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, బ్యాగరిరాజు, ఎండి యాదుల్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ఆనాడు విద్యా నేర్చుకున్న విద్యార్థులు పాతికేళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. నాడు విద్యార్థులు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999/2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు చెప్పిన గురువులు మోహన్ రెడ్డి, టీఎన్ ప్రభాకర్, కే రాములు, పుండరీకంగౌడ్, నీరజ, పెంటయ్య లకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ఉపాధ్యాయులకు నిజమైన గురుదక్షిణ అని తెలిపారు. ఆనాడు క్రమశిక్షణతో విద్య నేర్చుకున్న ప్రతి ఒక్కరు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ జీవితంలో ఉన్నతంగా స్థిరపడ్డారని ఇది సంతోషదాయకమన్నారు. తోటి స్నేహితులకు వీలైనంత సేవ చేయాలని, సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లల్ని సైతం ఉన్నత చదువులు చదివించాలని, చదువుతూనే సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించి గురువులను సన్మానించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం కలుసుకొని ఒకరికి ఒకరు స్నేహంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రం కృష్ణ గౌడ్, సంతోష్ కుమార్, మల్లేష్, పోచాగౌడ్, బిక్షపతి, రమేష్, ప్రవీణ్ కుమార్, శరత్, సౌమ్య, బిక్షపతి, శంకర్ గౌడ్, మంజుల, సంతోష, స్వప్న, రుబీన, మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ చైర్, ఇతర క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

## క్రీడలు సవాళ్ళను ఎదురుకునే శక్తిని పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, మానసిక పరిపక్వతను, సవాళ్ళను ఎదుర్కొనే శక్తిని పెంపొందిస్తుందని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు అన్నారు. ఆదివారం జిల్లా యువజన మరియు క్రీడల సంక్షేమ శాఖ సహకారంతో వ్యాయమ ఉపాధ్యాయులు, ఫుట్బాల్ కోచ్ ఎర్రవాడ నగేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ స్టేడియంలో ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్ సందర్శించి మాట్లాడారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని, ప్రస్తుత సమాజంలో బాలలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి స్వీయ రక్షణకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని దీనిని దృష్టిలో పెట్టుకొని తల్లి దండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. బాలలు గొప్ప ఆశయం ఏర్పర్చుకొని సాధన దిశలో పయనించాలని, చేడు అలవాట్లకు లోనుకావద్దని చిన్నచిన్న విషయాలకు కృంగవద్దని, ఆత్మహత్యలకు పలుపడవద్దని స్పష్టం చేశారు. ఫుట్బాల్ వేసవి శిభిరంలో మెలుకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నగేష్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, నాటి ఉపాధ్యాయుల బోధనతోనే ప్రస్తుతం పలు రకాల నైపుణ్యం గల పనులలో స్థిరపడ్డామని మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా విచ్చేసిన యాదగిరి, రామ్మోహన్, ఉమారాణి, అమృత ఉపాధ్యాయులు హాజరై మాట్లాడుతూ, పట్టుదల కృషి ఉంటే ఎంతో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవచ్చని మీరందరూ ఆయా రంగాలలో స్థిరపడ్డందుకు ఎంతో గర్వంగా ఉందని వారు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాల శాలువతో ఘనంగా సన్మానాలు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం...



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యా అంటే అన్ని రంగాలలో ఉపాధిన కల్పనలో రానించడానికి ఉపయోగపడే ఓ సాధనం అని, దానిని సరైన టైంలో సరైన విధంగా ఉపయోగించుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు ధశరథం, ఎన్.రాములు పేర్కొన్నారు. ధూల్మిట్ట మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 05 బ్యాచ్.. పదవతరగతి పూర్వ విద్యార్థులు " ఆత్మీయ సమ్మేళనం " ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ధూల్మిట్ట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన ఎర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు పాల్గోని మట్లాడుతూ... "ధూల్మిట్ట గ్రామం సరస్వతి నిలయం" అన్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విధ్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉండటం ధూల్మిట్టకు గర్వకారణం అన్నారు. 1965 నుండి ప్రారంభమైన పాఠశాలలో అనేక మంది విధ్యార్థులను తీర్చి దిద్దిన ఘనత ఈ పాఠశాలదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను మించిన దైవాలు లేరని వారిని వృద్దాప్యంలో చూసుకోవడం ప్రతి పిల్లల బాధ్యత అని విశ్రాంతి ఉపాధ్యాయులు గుర్తు చేశారు. అనంతరం నాటి విద్యార్థులు, నేటి పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి నుండి నేటి వరకు తమతమ జీవితాల్లో జరిగిన మదుర జ్ఞాపకాలను మిత్రులతో కలసి పంచుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంతి ఉపాధ్యాయులు ధశరథం, పోచ్చయ్య, ఎన్.రాములు, జి.బాలచందర్‌తో పాటుగా ధూల్మిట్ట ప్రస్థుత జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు ఎ.కరుణాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గోంన్నారు.

## కెసిఆర్ కుటుంబంపై అర్థరహితంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు

# 'బండి సంజయ్' పత్తా లేకుండా పోతాడు

చార్ పత్తా అంటే..

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చార్ పత్తా డ్రామా అంటూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పత్తా లేకుండా పోతారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు హెచ్చరించారు. బిఆర్ఎస్ కుటుంబ పార్టీ, అవినీతి పార్టీ అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరీంనగర్‌లో జివి రామకృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసలు బండి సంజయ్ సోయి లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కరీంనగర్ ఎంపిగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో ఉండి ఢిల్లీలో ఉండి చక్కదిద్దకుండా కరీంనగర్ గల్లీ లీడర్‌గా వ్యహరిస్తున్నారని దుయ్యబట్టారు. అస్తమానం కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కుటుంబ పార్టీ బిఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదంటున్న ఆయన ఎన్‌డిఏలో 23 కూటమిలున్నాయని తెలియదా? అని ప్రశ్నించారు. అందులో టిడిపి కుటుంబ పార్టీతో సహా జనసేన, మహారాష్ట్రలో అజిత్ పవార్, శివసేన, కర్ణాటకలో జేడీఎస్, జమ్మూకాశ్మరీల్ షేక్ అబ్దుల్లా సర్కార్, తమిళనాడు, బీహార్‌లోనూ కుటుంబ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదా? అని ప్రశ్నించారు. దేశంలో టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించినప్పుడు వారసత్వ రాజకీయాలు లేవని, వారంతా పునాది రాళ్లలాగా పనిచేశారని పేర్కొన్నారు. కేవలం పార్టీలో భాగస్వాములు మాత్రమేనని, క్షేత్రస్థాయిలో ప్రజల ఆశీర్వాదంతో ఎదిగి ప్రజాప్రతినిధులయ్యారన్నారు. ఇతర పార్టీల్లో సైతం అదే కొనసాగిందని గుర్తు చేశారు. అవినీతికి పాల్పడ్డారంటున్న బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఒక్క ఎఫ్ఐఆర్ అయినా నమోదైందా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష సాధింపు కోసం పెట్టిన చర్యలు కేసులు కావని స్పష్టం చేశారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం దెబ్బతినేలా చేస్తున్న బండి సంజయ్ నంబర్ వన్ క్రిమినల్ అని దుయ్యబట్టారు. రాష్ట్రం బాగు కోసం బిఆర్ఎస్ పనిచేస్తే రాష్ట్రాన్ని నాశనం కోసం బండి సంజయ్ కుయుక్తులు పన్నుతున్నారన్నారు. బిజెపి అగ్రనేతలు అమిత్‌షాపై మూడు కేసులు, మోడీపై వందల కేసులు లేవా? అని ప్రశ్నించారు. అనేకమైన సిబిఐ కేసులున్న వారిని జేబులో పెట్టుకున్న నరేంద్ర మోడీ దొంగల ముఠాను మోస్తున్నారని, అందులో బండి ఒక సభ్యుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో పడిపోయే నావ లాంటి బిజెపిలో తాము కలవబోమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీని ఇష్టారీతిన దుయ్యబట్టినా వారం రోజుల నుంచి బండి సంజయ్ కనీసం ఖండించలేదన్నారు. ఏపిలో మోడీ ప్రభుత్వం ప్రాజెక్టుల కోసం రూ.80 వేల కోట్లు కేటాయించారని, గోదావరి నీళ్లను ప్రకాశం జిల్లాకు తరలించే ప్రయత్నం చేస్తుంటే బండి సంజయ్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు?. మధ్య ప్రదేశ్‌లో మహిళా లెఫ్టినెంట్ కల్నల్‌పై బిజెపి ఎమ్మెల్యే మాట్లాడితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల విషయంలో దివాలాతీసామని ముఖ్యమంత్రి చెబుతుంటే ఢిల్లీకి వెళ్లి తెలంగాణకు అవసరమైన నిధులివ్వాలన్న సోయి లేకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు? కెసిఆర్ కుటుంబంపై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, చీటి రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, రవి, సంపత్, శేఖర్, చారి, తదితరులున్నారు.



## జెబిసిసిఐ స్టాండర్డ్ జేషన్ కమిటీ ఎజెండాలో

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బొగ్గగని కార్మికుల సవరించిన క్యాడర్ స్కీంపై చర్చించడానికై తేదీ 6–6–2025 కోల్ ఇండియా హెడ్డాఫీస్ కోల్‌కత్తాలో యాజమాన్యం, కార్మిక సంఘనాయకులతో జెబిసిసిఐ స్టాండర్ జేషన్ కమిటీ సమావేశం జరగనుంది. గత డిసెంబర్‌లో జరిగిన సమావేశంలో మినిట్స్ 8వ అంశంలో అధికారులకు 2017 జనవరి నుంచి 20 లక్షల గ్రాట్యుటీ సీలింగ్ అమలు పర్చినట్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అదే తేదీ నుంచి అమలు పరచాలని డ్రాఫ్ట్ చేయడం జరగనుంది. ఈనెల జరిగే సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యను ఎజెండాలో పొందుపరచి చర్చించి త్వరగా అమలు పరచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మండలంలోని అక్కేపల్లి గ్రామానికి చెందిన మబ్బు అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గోవిందరవు ఓదెలు ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## శ్రీహనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవ సంస్థ

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ప్రజా పక్షం / వేములవాడ టౌన్:** వేములవాడ శ్రీ హనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవాసంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా గేంట్యాల రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులుగా చిందం భగవాన్, ప్రధాన కార్యదర్శిగా తడగొప్పుల బాలరాజు, కోశాధికారి వేముల గంగాధర్, సంయుక్త కార్యదర్శి చిలుకదాస్,



కార్యవర్గ సభ్యులుగా బత్తుల తిరుపతి, ఎల్లే రాజు, భీమనాథుని సురేందర్, పులి భాస్కర్, గోవింద్ గంగారాజు, భోగా శ్రీహరిలు ప్రమాణస్వీకారం చేసినారు. సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు సిరపురం రమేష్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవధూత రజినీకాంత్ భావన ఋషి అధ్యక్షులు కొక్కుల అంజయ్య సేవా సంస్థాన్ మాజీ అధ్యక్షులు కొక్కుల బాలకృష్ణ, రాపల్లి శ్రీధర్ గూడూరు మధు వ్యవస్థాపకులు వేముల శ్రీనివాస్ కొక్కుల ప్రసాద్ మద్దిరాల నరేష్ బిల్ల కృష్ణారి వాసం రమేష్, నాగుల పరశురాములు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ప్రజాపక్షం/ముత్తారం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని వేగోళపు మంగ శ్రీనివాస్ గౌడ్ ప్రథమ పుత్రుడు వేగోలపు శ్రీ విద్య ప్రశాంత్ ఏకైక పత్రిక అగన్య శ్రీ కర్ణ వేదన మహోత్సవం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి వెంట కమాన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, రైతు బంధు రామగిరి మండల అధ్యక్షులు మ్యాదర వేన కుమార్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకేసి రవీందర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, కాపుర బోయిన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, వేగోళపు కృష్ణ స్వామి, కొండవేన ప్రభాకర్ యాదవ్, మారగొని వెంకటస్వామి, వేగోళపు రవీందర్, వేగోలపు సదానందం,మట్ట రాజు, కాట అనిల్ ,వేగోళపు జగదీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అందరి మనస్సు గెలిచిన వ్యక్తి వెంకటేశ్వర్లు

వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/ముత్తారం/రామగిరి :** అనేక కష్టాలు ఎదుర్కొని ఒక మంచి సింగరేణి ఉద్యోగిగా అందరి మనస్సు గెలిచిన వ్యక్తి ఉప్పుల వెంకటేశ్వర్లు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. గత ఏడాది ఓపెన్ కాస్ట్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన ఓసీపీ 2 టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ ఉప్పుల వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతిని సెంటనరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సభకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిని ఎవరూ ఆపలేరని, మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికి తెలియదన్నారు. అయితే సింగరేణి ప్రమాదంలో గొప్ప మనస్సున వ్యక్తి వెంకటేశ్వర్లు మృతి చెందడం బాధాకరమని, ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన అన్నారు.



## రాజన్న కోడెల మరణాలపై

# కనికరం లేని యంత్రాంగం


బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ

**ప్రజా పక్షం / వేములవాడ టౌన్:** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి రాజన్న కోడెల మృత్యు ఘోష ఆగడం లేదు వారం రోజుల్లో సుమారు 20 కోడెల మరణం ఆలయ అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం అంటూ భారత రాష్ట్ర సమితి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాజన్న కోడలు పిట్టల రాలిపోతున్న ఆలయ యంత్రాంగానికి కనికరం లేకపోవడం బాధాకరమన్నారు. గత రెండు రోజుల క్రితం మృతి చెందిన కోడెలను గోశాలలోనే పూర్తివేసి కోడలను సంరక్షించడం చేతకానితనాన్ని మరోసారి ఆలయ యంత్రాంగం, గోశాల నిర్వహణ అధికారులు రుజువు చేసుకున్నారన్నారు. గోశాల నిర్వహణ పూర్తి స్థాయిలో లోపించిందని మండిపడ్డారు. కోట్లాది రూపాయల ఆదాయాన్ని తీసుకువచ్చే కోడెలను నిర్లక్ష్యానికి గురి చేయడం పట్ల ఘాటుగా స్పందించారు. కోడెల మృతికి కారణమైన అధికారులపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేక తో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామి వారికి నిజకోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. అసలు రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణికి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా పకడ్బందీగా పంపిణీ జరగాలని సూచించారు. ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50 వేల కోడెలను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యాయనం చేసి కాపాడాలని సూచించారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**ప్రజాపక్షం/ వేములవాడ:** ఇంటర్మీడియట్, పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ (గోప) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన ప్రతిభ పురస్కారాల కార్యక్రమం ఆదివారం వేములవాడ గౌడ భవనంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, గోప రాష్ట్ర అధ్యక్షులు బండిసాయన్న గౌడ్‌లు హాజరయ్యారు. ఇంటర్మీడియట్‌లో 950, పదిలో 540 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థినీవిద్యార్థులకు మెమొంటో, ప్రశంస పత్రం, మెడల్‌తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ లక్ష్యం చేరే దిశగా ఏకాగ్రతతో పనిచేస్తే మీ గోల్ ని సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పురస్కారాల ఫండ్ ప్రదాత నేరెళ్ల తిరుమల్ గౌడ్, గోప రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్,కళ్యాణ్ చక్రవర్తి, మీరయ్య గౌడ్, అమర గాని నరసయ్య గౌడ్, విక్కుర్తి లక్ష్మీ నారాయణ, పదిరే బాలా గౌడ్, రామచంద్రం గౌడ్, పులి లక్ష్మీ పతి గౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్, దూలం సంపత్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, రాజు గౌడ్, కృష్ణ ప్రసాద్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, దేవయ్య గౌడ్, ఆంజనేయ గౌడ్, పులి రాంగోపాల్ గౌడ్, విక్కుర్తి అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపిల సేవలు అమూల్యం



**ప్రజాపక్షం / ధర్మపురి :** గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన ప్రాథమిక చికిత్సను అందించి రోగిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతున్న ఆర్ఎంపి, పిఎంపిల సేవలు అమూల్యమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని కమ్యూనిటీ పారామెడిక్స్ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఆదివారం జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా వేముల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఒడ్డేటి నరేష్, కోశాధికారిగా కదారి గంగాధర్‌లు బాధ్యతలు స్వీకరించగా నూతన కమిటీ బాధ్యులను విప్ లక్ష్మ ణ్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆర్ఎంపి, పిఎంపిలకు రాష్ట్ర ప్రభుత్వం అ న్ని విధాల అండగా ఉంటుందని పేర్కొన్నారు. మీ పరిధిలోని వైద్యానికి మించి చికిత్సలు చేసి ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. పిసిసి సభ్యులు సంగనబట్ల దినేష్, నాయకులు చీపిరిశెట్టి రాజేష్, సుముఖ్, షబ్బీర్, ఆర్ఎంపి, పిఎంపిలు రెంటం శంకర్, సిరికొండ అశోక్, మామిడాల రవీందర్, ఎదులాపురం మహేందర్, నలువాల రాజేంద్ర ప్రసాద్, చిలుముల రవీందర్, కరుణాకర్, రామకిష్టయ్య, లక్ష్మ ణ్, సత్యం, అశోక్ పాల్గొన్నారు.

**విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు**

ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహా స్వామి దేవాలయంలోని అర్చకులు, వేదపండితులు వేతనాలు పెంచుతూ దేవాదాయ శాఖ ద్వారా ఉత్తర్వులు విడుదలైన సందర్భంగా ఆదివారం అర్చకులు, వేదపండితులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్, మాజీ చైర్మన్ ఎస్. దినేష్, నాయకులు చిలుముల లక్ష్మ ణ్, కమిటీ సభ్యులు సాయికిరణ్, శ్రీధర్, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు, నేరేళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ డి. కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చక పండితులు పాల్గొన్నారు.

## సారూ.. మా గ్రామానికి రోడ్డు వేయండి

ఎంపి బండి సంజయ్‌కు వినతి



**ప్రజాపక్షం/గంగాధర:** అధ్వాన్నంగా మారిన గంగాధర మండలం చెర్లపల్లి ఆర్ గ్రామానికి వెళ్లే రహదారికి బిటి రోడ్డు వేయాలని కోరుతూ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎల్లెపు కనుకయ్య, పుల్కం లక్ష్మ ణ్‌లు ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనుకయ్య మాట్లాడుతూ తమ గ్రామానికి ప్రధాన సమస్య రహదారేనని, ఎన్నో దశాబ్దాలుగా ఎంతో మంది ఎమ్మెల్యేలకు విన్నవించినా సమస్య తీరడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా రోడ్డు సమస్య మాత్రం మారడం లేదన్నారు. వచ్చే వర్షాకాలంలో మట్టి రోడ్డు గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామన్నారు. ర్యాలపల్లి పరిధిలోని కుర్మపల్లి గ్రామం నుంచి చెర్లపల్లి(ఆర్) మీదుగా జగిత్యాల మల్యాల మండలం బల్వంతాపూర్ వరకు 5 కిలోమీటర్లు, చెర్లపల్లి(ఆర్) నుంచి కొడిమ్యాల మండలం నరసింహులపల్లె వరకు 2 కిలోమీటర్ల బీటీ రోడ్డు వేయాలని కోరినట్లు పేర్కొన్నారు. అందుకు బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## నేడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 735 నుంచి 9 గంటల వరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు తూము రవీందర్ పటేల్ తెలిపారు. అంతర్గాం గ్రామ పంచాయతీ కార్యాలయం, తపాలా కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రక్షక భటాధికారి కార్యాలయం, టీటీపీఎస్ అంతర్గాం గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయం, మండల వ్యవసాయాధికారి కార్యాలయం, పశు వైద్యాధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో వరుసగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 3న చట్టాలపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ ఆవరణంలో ఈ నెల మూడవ తేదీనలీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు చట్టపరమైన హక్కులు, బాధ్యతలు, చట్టాల గురించి అవగాహన కల్పించే కార్యక్రమం.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## మేనమామలా పెండ్లి చేశారు... మేం చల్లగా ఉన్నం



**ప్రజాపక్షం/ముత్తారం :** తల్లిదండ్రులు లేకపోయినా మేనమామలా ముందుండి పెండ్లి చే సిండ్రు... మేము పిల్లా పాపలతో చల్లగా ఉన్నామం టూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదబండ గ్రామానికి చెందిన పందుల కోమలత దేవేందర్ అన్నారు. మైదబండ గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లినమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కోమలత దంపతులు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంథని ఎమ్మెల్యేగా 2018లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంథనిలో పేదింటి ఆడబిడ్డలకు సంప్రదాయ పద్ధతిలో జరిపించిన సామూహిక వివాహాల్లో కోమలత దేవేందర్‌తో వివాహం జరిగింది. అయితే ముత్తారం మండలం మైదబండ గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే ను కలిసిన ఆమె ఆనాడు తన మేనమామ స్థానంలో నిలిచి పెండ్లి జరిపించాడని, తన కుటుంబం ఈనాడు ఎంతో సంతోషంగా ఉందని, పుట్ట మధూకర్ చల్లని దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని ఆమె కోరుకున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని మైదబండ గ్రామానికి చెందిన బియ్యని లింగయ్య ఇటీవలే మరణించగ మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలి

కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రావణ్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** దళిత విద్యార్థిని విద్యార్థులు బాత్రూములు కడగాలి తరగతి గదులు హాస్టల్ రూములు శుభ్రం చేసుకోవాలి అని దళిత విద్యార్థులను కించపరుస్తూ మాట్లాడిన గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిని ని తక్షణమే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే మార్చాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేవీపీస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అభ్యంతరకరమన్నారు.దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా? వారేమైనా రాజులా అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని మండిపడ్డారు. అలుగు వర్షిని తమ ఆఫీసు బాత్రూం లను వారే కడుక్కుంటున్నారా?ఆఫీసు రూములను వారే ఊడ్చుకుంటున్నారా? సెలవివ్వాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారి విద్యార్థులోకాన్ని అవమానించడం శోచనీయమన్నారు. దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిరకాల అవమానాలకు బాధలను భరిస్తున్న దళిత విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగే వారిని సైతం అవమానిస్తూనే ఉంటారా?అని ప్రశ్నించారు . ఈ అవమానాలతో వారి చదువులు ఎలా సాగాలని ఈ విషయంపై తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలన్నారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు, ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక,గురు కులాలకు వచ్చే పిల్లలు పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలనిఅవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదని , రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహా, నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకుని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బిసిల సమావేశానికి తరలిన జిల్లా నాయకులు



**ప్రజాపక్షం/కరీంనగర్:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరిగిన బిసిల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుంచి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గల కళింగభవన్‌లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలోనూ బిసిలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో బిసి వాదం బలంగా నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, మెటుకూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## కోడెల మృతిపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళన నిర్వహిస్తాం

బిజెపి నాయకుడు ప్రతాప రామకృష్ణ

**ప్రజా పక్షం/ వేములవాడ:** రాజన్న గోశాలలో వరుసగా కోడెల మృతి చెందుతుండంతో గోశాలను సందర్శించిన బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ దేవాలయ గోశాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆలయ అధికారులదా.. జిల్లా కలెక్టర్ దా... అని ప్రశ్నించారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ రాజన్న ఆలయానికి వచ్చిన సందర్భంలో కోడె మొక్కులను చెల్లించుకున్నారు, అదేవిధంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు ఎవరు వచ్చినా స్వామివారికి కోడె మొక్కులను చెల్లించుకుని స్వామివారిని దర్శించుకుంటారు కానీ ఆ కోడెల సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాత్రం తీసుకోవడం లేదని అన్నారు. ఆలయ విస్తరణను చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం తప్ప సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో చిత్తశుద్ధి లేదని, సామాన్య భక్తులకు దర్శనం కల్పించే విధంగా ఏర్పాటు చేయాలని, గోశాలను ఆధునికరించడం లాంటివి చేయాలని సూచించారు. దేవాలయ అధికారులు గోశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమన్వయ లోపం వల్ల ఇలాంటి అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వెంటనే స్పందించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.